www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 17 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10,శుక్రవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 17 | Rangareddy | Editor : Yela Purushotham | 10,Friday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిధిలోని అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్ మాధవి- రమేష్

వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 9 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు గురువారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సౌజన్యంతో అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారుగురువారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గార్లు ఈ అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు మండుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వివిధ పనుల నిమిత్తం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ అంబలి కేంద్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఇట్టి అంబలి కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల తిరుపతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, కదిలే రాములు, క్యాంపు కార్యాలయం సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నగరనిజం జిల్లా అనుబంధం

### అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ



మేడ్చల్ మల్కాజ్గిరి, 09 ఏప్రిల్ (నగర నిజం) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్ పల్లి డిగ్రీ కళాశాలలో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నం మహేందర్ రెడ్డి, మాధవరం కృష్ణా రావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లందరికీ మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అలాగే 09 ఏప్రిల్ నుంచి 23 ఏప్రిల్ వరకు నిర్వహించనున్న పోషణ్ పక్వాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సీడీపీవో, సూపర్వైజర్లు, ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిని అన్ని గ్రామాలకు సరఫరా చేయాలి

**గత 15 రోజులుగా గ్రామాల్లో నీళ్లు అందక ప్రజల అవస్థలు**

**మంచాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చీరాల రమేష్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9 ( నగరనిజం ) : అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు. గురువారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత నెలరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదా అని ప్రశ్నించారు. కనీసం మంచినీటి సరఫరా చేయలేని అసమర్థత ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు, బీజేపీ జిల్లా నాయకులు జంగయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింధం రఘుపతి, నూతనగంటి శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము, శేఖర్, చింధం జంగయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్‌ను ఘనంగా సన్మానించిన వార్డ్ మెంబర్ ఆకువత్తిని నిరంజన్



కోరుట్ల ఏప్రిల్ 09 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం లోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, జోగినపల్లి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో భాగంగా వెళుతున్న క్రమంలో పైడిమడుగు గ్రామపంచాయతీ కార్యాలయానికి నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వార్డు మెంబర్ ఆకు వత్తిని నిరంజన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైడిమడుగు గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉప సర్పంచ్ గాందరి శ్రీనివాస్ సుజాత, వార్డ్ మెంబర్ ఆకువతిని నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పైన దుస్తులు.... లోపల గంజాయి ప్యాకెట్లు

**శంషాబాద్ విమానాశ్రయంలో 13.2 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత**

**సినీ ఫక్కీలో గుట్టు రట్టు చేసిన కస్టమ్స్ అధికారులు**

**బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన గంజాయి స్మగ్లర్**

**నిందితుడి పై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు**










రాజేంద్రనగర్, ఏప్రిల్9(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయం కేంద్రంగా గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. బ్యాంకాక్ టు హైదరాబాద్... వయా శంషాబాద్ విమానాశ్రయం అన్న చందంగా రెచ్చిపోతున్న గంజాయి స్మగ్లర్లు.... ప్రయాణికుల ముసుగులో విదేశీ గంజాయిని హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్నారు. తాజాగా బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ గంజాయి స్మగ్లర్ ఆట కట్టించిన శంషాబాద్ విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు.... నిందితుడి వద్ద నుండి 13.2 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. శంషాబాద్ విమానాశ్రయం కస్టమ్స్ అధికారుల కథనం ప్రకారం గంజాయి పట్టివేత ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాంకాక్ నుండి థాయ్ ఎయిర్ లైన్స్ విమానంలో హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడు తన లగేజీ బ్యాగులో 22 ప్యాకెట్ల గంజాయిని అమర్చుకొని వచ్చాడు. కస్టమ్స్ సధికారులకు ఏమాత్రం అనుమానం కలగని రీతిలో లగేజ్ బ్యాగు లోపల గంజాయి ప్యాకెట్లు అమర్చుకున్న నిందితుడు.... పైన దుస్తులు పెట్టుకొని వచ్చాడు. అయితే నిందితుడి ప్రవర్తన పై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని తమదైన స్టైల్ లో విచారించారు కస్టమ్స్ అధికారులు. దీంతో నిందితుడి లగేజ్ బ్యాగ్ ను స్కానింగ్ చేయడంతో బండారం బట్టబయలు అయింది. ఈ మేరకు లగేజీ బ్యాగులో 22 ప్యాకెట్లలో అమర్చుకొని వచ్చిన 13.2 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పైన పటారం... లోన లొటారం అన్న చందంగా గంజాయి స్మగ్లర్ విదేశీ గంజాయిని సినీ ఫక్కీలో తరలిస్తూ అడ్డంగా దొరికిపోయాడు. ఈ మేరకు నిందితుడి పై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన కస్టమ్స్ అధికారులు... దర్యాప్తు సాగిస్తున్నారు.

# డాన్స్ మాస్టర్ అశోక్

## కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**డాన్స్ మాస్టర్ కుమారుడికి ఆర్బిఓఎల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పిస్తానని హామీ**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 9 : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన డాన్స్ మాస్టర్ అశోక్ కళా రంగంలో చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇటీవల గుండెపోటుతో మరణించిన డాన్స్ మాస్టర్ అశోక్ నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ మాస్టర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన, వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో మంది యువతీ యువకులను ఉత్తమ డాన్సర్లుగా తీర్చిదిద్దిన ఘనత అశోక్ మాస్టర్‌కే దక్కుతుందన్నారు. పోతురాజు విన్యాసాలు కేవలం అశోక్ మాస్టర్ కే సాధ్యమన్నారు. ఆయన అకాల మరణం తాండూరు కళాకారుల లోకానికి పెద్ద తీరనిలోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.అశోక్ మాస్టర్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, అలాగే వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని అన్నారు.అశోక్ మాస్టర్ కుమారుడికి తన ఆర్బిఓఎల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింహులు, మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్రెడ్డి, కౌన్సిలర్లు దివిటి యెల్లప్ప, నారా శ్రీలత శ్రీకాంత్, జుబేర్ లాల, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధికి 1 లక్ష విరాళం

## సామాజిక సేవలో ముందున్న జాలిగం రాకేష్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నగర నిజం ప్రతినిధి):132వ డివిజన్ న్యూ వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ విజయ గణపతి ఆలయం అభివృద్ధి పనులకు ఊతమిచ్చేందుకు ప్రముఖ నాయకుడు, ఉద్యమకారుడు జాలిగం రాకేష్ రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ విరాళం ద్వారా ఆలయ నిర్మాణ పనులు మరింత వేగవంతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు దాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, విశాల్, శంకర్, దేవరాజులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణ పురోగతి, అవసరమైన సౌకర్యాలపై సమగ్రంగా చర్చించారు. ఆలయ నిర్మాణంలో స్థానిక ప్రజల సహకారం ఎంతో కీలకమని, అందరూ కలిసి కట్టుగా ముందుకు వస్తే ఈ ఆలయం ప్రాంతానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఇలాంటి దాతృత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం నిర్మాణం ద్వారా ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, యువతలో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జాలిగం రాకేష్ చేసిన విరాళాన్ని అభినందిస్తూ, ఆయన సామాజిక సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. నిరుపేదల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ, భక్తి, సేవ, సమాజ అభివృద్ధి అనే మూడు మార్గాల్లో ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణం కేవలం ఒక నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రజల మనోభావాలను కలిపే పవిత్ర కర్తవ్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం, ఆధ్యాత్మిక, సామాజిక అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమం ముగింపులో ఆలయ కమిటీ సభ్యులు జాలిగం రాకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చేసిన ఈ దాతృత్వం ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ప్రాంతీయ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సందల్ ముబారక్ సందర్భంగా దర్గా సందర్శించిన జాలిగం రాకేష్ -మతసౌహార్దానికి ప్రతీకగా కార్యక్రమం





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నగర నిజం ప్రతినిధి):293 సూరారం న్యూ శివాలయం పరిధిలో నిర్వహించిన సందల్ ముబారక్ కార్యక్రమం సందర్భంగా ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు దీ=హా నాయకులు జాలిగం రాకేష్ దర్గా ను సందర్శించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం మతసౌహార్దానికి ప్రతీకగా నిలిచింది. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం ద్వారా "వైవిధ్యంలో ఏకత్వం" అనే భావనను చాటిచెప్పింది. ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ, మత భేదాలు పక్కనపెట్టి అందరూ కలిసి జీవించడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.కార్యక్రమంలో అను బాబా, సలీం, సమీర్, సజ్జుఖాన్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ సందల్ ముబారక్ కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తూ మతసౌహార్దాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు.స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేసి, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్నవారు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, సమాజంలో శాంతి, సఖ్యత కొనసాగాలని ఆకాంక్షించరు.

# డిగ్రీ విద్యార్థుల కోసం నూతన భవనం ప్రారంభం

## విద్యే జీవితం మార్చే శక్తి: నేతల పిలుపు








కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నగర నిజం ప్రతినిధి):కూకట్పల్లి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రముఖ నేత పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యే మనుషుల జీవితాలను పూర్తిగా మార్చగల శక్తి అని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా విద్యా రంగ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇస్తున్నామని, కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం అవసరమైన నిధులు సమకూర్చడమే కాకుండా, మరో కళాశాల స్థాపనకు అవసరమైన స్థలం కూడా గుర్తించి అభివృద్ధి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేయగా, అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ చర్యలు విద్యార్థుల డిజిటల్ విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల పనితీరుకు తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, చీఖ× నాయకులు, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న వి. జగదీశ్వర్ గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.డీసీసీ అధ్యక్షులు, గౌరవ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం, వారి సమస్యలను పరిష్కరించడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమన్వయంతో ముందుకు సాగితే పార్టీకి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.

**సమావేశంలో ఇతర రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.**

## వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: డీసీపీ రితిరాజ్






కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నగర నిజం ప్రతినిధి):వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, ఐపీఎస్ పిలుపు మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్ పేర్కొన్నారు.బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని డీసీపీ రితిరాజ్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. సైబరాబాద్ పోలీస్ శాఖ తరపున బాలానగర్ పోలీస్ సిబ్బంది చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా బాటసారుల దాహార్తి తీరుతుందని తెలిపారు. పోలీసులు సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అలాగే ప్రజలు ఎండలో అనవసరంగా తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డీఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 9 వనపర్తి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు కావడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 239 ప్రకారం 2022 లో జారీచేసిన అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఏప్రిల్ 30 తో ముగుస్తున్నందున మే, 1వ తేదీ నుండి 2 సంవత్సరాల కాల పరిమితితో కూడిన కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున జర్నలిస్టులు తేది: 12-4-2026 లోపు తప్పులు లేకుండా అన్ని ధృపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. తేది: 12-4-2026 సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను మాత్రమే మొదటి అక్రిడేషన్ జాబితా కింద పరిగణనలోకి తీసుకొని జిల్లా కమిటీ ద్వారా పరిశీలన చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడును. నిర్ణీత గడువు తర్వాత దరఖాస్తు చేసుకున్న వారిని రెండవ జాబితాలో పరిశీలించబడునని తెలియజేశారు.

# ఆర్టిసన్ కార్మికులకు ఏ.పీ.ఎస్.ఈ.బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**- తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ డిమాండ్**



మెదక్ బ్యూరో : నగర నిజం తూప్రాన్.మెదక్ జిల్లా తూప్రాన్ లో విద్యుత్ డివిజినల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఆర్టిసన్ కార్మికులు టెంట్ వేసుకొని ధర్నా నిర్వహిస్తూ నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ అద్వర్యంలో తమను ఆర్టిసన్ కార్మికుల నుండి ఏ. పి.ఎస్.ఈ. బి లో సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిసన్ కార్మికులు మాట్లాడుతూ ఆర్టిసన్ ఉద్యోగుల నుండి పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రతా కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తూప్రాన్ విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో మెదక్ జిల్లా జేఏసీ పిలుపు మేరకు ధర్నా సమ్మెబాట చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



మెదక్ బ్యూరో :నగర నిజం :ఏప్రిల్ 09, 2026: ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు.డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ... డి.బి శ్రీనివాసరావుఅధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు.జిల్లా ఎస్పీ . డి. వి శ్రీనివాసరావు. మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ....ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల చెర నుంచి ‘చింతలకుంట’కు విముక్తి!



మేడ్చల్ ఏప్రిల్ 9(నగరం నిజం)మేడ్చల్ మండల పరిధిలోని నూతన్‌కల్ గ్రామంలో కనుమరుగవుతున్న చారిత్రక జలవనరు ‘చింతలకుంట’ పరిరక్షణకు ఎట్టకేలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది. కుంట గల్లంతు, భారీ ఎత్తున జరుగుతున్న భూదోపిడీపై పత్రికల్లో వచ్చిన వరుస కథనాలకు మేడ్చల్ తహసీల్దార్ వీరనాల భూపాల్ సానుకూలంగా స్పందించారు. కుంట వాస్తవ స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో ఉన్న ఈ కుంటకు విముక్తి లభించే ఆశలు చిగురించాయి.

### గ్రామ పటంలో కుంట ఉన్న మాట వాస్తవమే..

నూతన్‌కల్ గ్రామ పటంలో (విలేజ్ మ్యాప్) చింతలకుంట ఉన్న మాట వాస్తవమేనని తహసీల్దార్ భూపాల్ అధికారికంగా అంగీకరించారు. అయితే, ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులపై పూర్తి స్థాయి స్పష్టత రావాల్సి ఉందన్నారు. పాత రికార్డుల ఆధారంగా కుంట వాస్తవ విస్తీర్ణం ఎంత? ప్రస్తుతం ఎంత భూమి ఆక్రమణకు గురైంది? అనే విషయాలను నిర్ధారించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల నుంచి సమగ్ర నివేదిక కోరుతామని ఆయన స్పష్టం చేశారు. తహసీల్దార్ తాజా ప్రకటనతో కుంట పరిరక్షణకు అధికారికంగా తొలి అడుగు పడినట్లయింది.

### ఇక ఇరిగేషన్ అధికారులదే బాధ్యత

రెవెన్యూ శాఖ స్పందనతో ఇప్పుడు అందరి దృష్టి ఇరిగేషన్ శాఖపై పడింది. తహసీల్దార్ ఆదేశాల మేరకు, ఇరిగేషన్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాల్సి ఉంది. పాత రికార్డులను సమన్వయం చేసుకుని చెరువు వాస్తవ విస్తీర్ణం, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఖీూ), బఫర్ జోన్ సరిహద్దులను పక్కాగా నిర్ధారించాలి. ఈ సర్వే పూర్తయితే ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ జలవనరును కాపాడే దిశగా నీటిపారుదల శాఖ అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# తూప్రాన్ ప్రజల ఆగ్రహ గర్జన

**ఎమ్మెల్యే కేసీఆర్ చిత్ర పటానికి వినతి కాదు, హెచ్చరికేనా?**

**“ఓటు వేసిన పాపానికి మీ ఫోటోకే వినతి”**

**గజ్వేల్ ఎమ్మెల్యేపై తూప్రాన్ ప్రజల మండిపాటు**

**ఫాం హౌజ్ నుంచి బయటకు రావాలని డిమాండ్**





మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్, ఏప్రిల్ 9.గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తూప్రాన్ మండల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి చిత్ర పటానికి వినతి పత్రం సమర్పించారు. మా ఉరికి మా ఎమ్మెల్యే కేసీఆర్ వస్తుందంటూ గత రెండు మూడు రోజులుగా దండోరా వేయించి ప్రచారం చేశారు. అయితే ఈ వినతి పత్రం కంటే ఎక్కువగా ఇది ప్రజల ఆవేదన, ఆగ్రహం, నిరాశ కలిసిన గళంగా మారింది. ఫాం హౌజ్ నుంచి బయటకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ కు “డివిజన్ ఇచ్చారు. అభివృద్ధి ఎక్కడ?” అని ప్రజల ప్రశ్నతూప్రాన్ డివిజన్ గా ఏర్పడినప్పటి నుండి మౌలిక వసతులు అభివృద్ధి కాలేదని ప్రజలు మండిపడ్డారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలువంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేవని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ప్రాజెక్టులుమధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లునిలిచిపోయిన తూప్రాన్ రింగ్ రోడ్‌మంజూరైన కానీ అమలు కాలేదు. కోర్టు మంజూరైంది ఏర్పాటు కాలేదు. పక్కా భవనం మంజూరి కాలేదు. ఈ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలనిప్రజలు డిమాండ్ చేశారు. అత్యవసర సేవలు లేక ఇబ్బందులుతూప్రాన్‌లో ఇంకా: ఫైర్ స్టేషన్ లేదు, అర్బన్ ౹ాఁఁజ లేదు, డిగ్రీ కాలేజ్ లేదు అత్యవసర సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల సమస్యలతో గ్రామాలు అస్తవ్యస్తంభారీ వర్షాల కారణంగా తూప్రాన్ నుండి కిష్టాపూర్, గుండ్రెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే రెండు మార్గాలు దెబ్బతిన్నాయి. చెక్‌డ్యామ్‌ల వద్ద రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రతి సంవత్సరం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి అవసరంబ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి అత్యవసరమని, పెరుగుతున్న రైలు రాకపోకల దృష్ట్యా రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. హైటెక్ ప్రభుత్వ పాఠశాల తూప్రాన్ కు ఎందుకు కాదు? ఎవరి నిర్లక్ష్యం ఎవరి పాపం ఇది అని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా హైటెక్ సౌకర్యాలతో పాఠశాలలు మంజూరు అవుతున్న నేపథ్యంలో తూప్రాన్‌కు కూడా అన్ని హంగులతో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.తూప్రాన్‌కు నియోజకవర్గ హోదా ఇవ్వాలన్న డిమాండ్ చేస్తూ.. తూప్రాన్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, దీనికి ప్రత్యేక నియోజకవర్గ హోదా ఇవ్వాలని ప్రజలు బలంగా కోరుతున్నారు. “ఎమ్మెల్యేను కలవలేక ఫోటోకే వినతి పత్రం” ఇచ్చి తీవ్ర విమర్శతో నిరసన తెలిపారు.ఎన్నికల్లో గెలిపించినప్పటికీ ఎమ్మెల్యేను నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో, ఆయన చిత్రపటానికి ఈ వినతి అందించాల్సి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతున్నాయి.రాజకీయంగా వేడి పెంచిన తూప్రాన్ సమస్యలుఈ వినతి పత్రం కేవలం సమస్యల జాబితా కాదు. ఇది ప్రజల సహనానికి చివరి గీత అని స్థానికులు చెబుతున్నారు.ఇప్పుడు స్పందన ఎలా ఉంటుందో అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఏఐసీసీ అధ్యక్షుడిపై మండిపడ్డ తాండూర్ బీజేపీ నేతలు

**మల్లిఖార్జున ఖర్గేపై తాండూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**మతవిద్వేషాలను రెచ్చగొడుతూ చేసిన వ్యాఖ్యలపై చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 9 :ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై తాండూరు బీజేపీ నేతలు మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని తాండూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గురువారం రోజు తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలను ఉద్దేశించి మతవిద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో మతకల్లోలాలను సృష్టించే విధంగా సభాముఖంగా చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అన్నారు.కాబట్టి ఆయనపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తాండూర్ బిజెపి నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, రాష్ట్ర మహిళా మూర్చ నాయకులు సాహు శ్రీలత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, డి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బండారు శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, కందనెల్లి సంగమేశ్వర్, ఇందూర్ రాములు, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

10 శుక్రవారం,ఏప్రిల్,2026

# గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

**గ్రంథాలయం అభివృద్ధి పలు అంశాల పై కలెక్టర్ కు వివరిస్తున్న జిల్లా గ్రంథాలయం చైర్మన్ గోవర్ధన్ సాగర్**





వనపర్తి జిల్లా నగర నిజం జిల్లాలోని గురువారంనాడు జిల్లా కలెక్టర్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి, అక్కడ భవనంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇటీవల గ్రంథాలయ భవనంలో చేపట్టిన మొదటి అంతస్తు నిర్మాణ పనులు మరియు మరమ్మత్తు పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. త్వరలోనే నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్, గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను సరైన రీతిలో వినియోగించుకునేలా సంబంధిత అధికారులను సూచించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిటీ స్కాన్ కేంద్రం సందర్శన వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) నిధులతో అందించిన సిటీ స్కాన్ యంత్రాన్ని పరిశీలించారు. రోగులకు సిటీ స్కాన్ యంత్రం ద్వారా మెరుగైన సేవలను అందించాలని, స్కానింగ్ అనంతరం రోగులకు నివేదికలను సమయానికి అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే సిటీ స్కాన్ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు తేదీ ఖరారు చేయడం జరుగుతుందని అందుకు తగ్గట్టు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిజిహెచ్ సూపరింటెంట్ అరుణ కుమారి ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఇతర వైద్యులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఎన్ఎస్‌యుఐ వనపర్తి జిల్లా నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో 56 వ ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 9 వనపర్తి జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఎన్ ఎస్ యు ఐ 56 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అన్యాయంపై ఎక్కుపెట్టిన బాణంలా ఎన్ఎస్‌యూఐ జైత్రయాత్ర కొనసాగుతుంది.ఈ కార్యక్రమం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదన్న , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కొల్లా వెంకటేష్ , మెంటపల్లి సర్పంచ్ రాములు , నూతన కౌన్సిలర్ 32 వ వార్డు బండారు విజయ లక్ష్మి , 9 వ వార్డు విబూది మహేశ్వరి , ఎస్టీ సెల్ ఎల్లన్న , మాజీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు బాబా , వనపర్తి జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ , అత్తం చరణ్ , అనిల్ , శివ , అబ్రార్ , భాను మతీన్ ,సుకుమార్ , పవన్ , జానకి రాములు , శరత్ , పవన్ , లక్ష్య , శివ , విద్యార్థులు పాల్గొన్నారు.



# కరెంట్ కష్టాలకు శాశ్వత చెక్ సోలార్ పవర్‌తో స్వయం సమృద్ధి

**ఒక నిర్ణయం... 20 ఏళ్ల లాభం--సోలార్ పవర్‌తో స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్**



హైదరాబాద్, ఏప్రిల్ 9 (నగర నిజం): ఇటీవల జరిగిన పరిస్థితులను చూసి మనం ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకున్నాం --- ఎమర్జెన్సీ టైంలో కరెంట్ లేకపోతే ఎంత కష్టం అనేది. అటువంటి పరిస్థితుల్లో కూడా మన కమ్యూనికేషన్, అవసరాల కోసం సోలార్ పవర్ మనకు పెద్ద సహాయం చేస్తుంది.ఒకసారి మనం సోలార్ కనెక్షన్ తీసుకుంటే:కనీసం 20 సంవత్సరాలు వరకు పవర్ బిల్లు టెన్షన్ ఉండదుతక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభంఈఎంఐ సౌకర్యం అందుబాటులో ఉంటుందిప్రభుత్వ సబ్సిడీ కూడా లభిస్తుంది.మొదటి 4 సంవత్సరాలు: మీరు కరెంట్ బిల్లు కంటే ఈఎంఐ చెల్లిస్తే సరిపోతుంది.4 సంవత్సరాల తర్వాత: మీకు కరెంట్ బిల్లు పూర్తిగా తగ్గిపోతుంది అదనంగా తయారైన పవర్‌ను పవర్ గ్రిడ్‌కి అమ్మి డబ్బు సంపాదించవచ్చు. అంటే మీరు వినియోగించే విద్యుత్ మాత్రమే కాదు, మీరు విద్యుత్ ఉత్పత్తిదారుగా మారే అవకాశం! సోలార్ కనెక్షన్ కోసం ఇప్పుడే సంప్రదించండి:6300550178

# హస్తినాపురంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ముఖ్య అతిథి : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (నగర నిజం) హస్తినాపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సౌత్ ప్రాంతంలో శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి 14వ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో టీజీ ఐసెట్ అవగాహన కేఎల్ యూనివర్సిటీ మోడల్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహణ





హయత్‌నగర్, ఏప్రిల్ 9 (నగర నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎంసీఏ) కోర్సులపై టీజీ ఐసెట్ పరీక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జ్ డా. దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు సంబంధించిన మోడల్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఉన్నత విద్యకు అవసరమైన అకాడెమిక్ సన్నద్ధతను అంచనా వేయడం లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. కేఎల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ భాగంగా వివిధ ఆప్టిట్యూడ్ ఆధారిత పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం అందిస్తున్నామని కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, మ్యాథమెటిక్స్ విభాగాల సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్ రెడ్డి, డా. ఏ. దుర్గాప్రసాద్, డా. డి. మక్ల, డా. రమాదేవి, డా. సుబ్రమణ్యం, డా. శారద, శ్రీ ఎన్. బాల, డా. ధనరాజ్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో హెచ్ఐవి అవగాహన ర్యాలీ ప్రజల్లో చైతన్యం పెంపు లక్ష్యం





ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (నగర నిజం): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు గురువారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా కుంట్లూర్ రోడ్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ పై సరైన అవగాహన లేకపోవడం వల్ల సమాజంలో అనేక అపోహలు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. హెచ్ఐవి బాధితులను దూరంగా చూడకుండా వారికి మానసిక, సామాజిక మద్దతు అందించాలని సూచించారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎన్జీవోలు, నర్సింగ్ విద్యార్థులు మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్
## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9 ( నగరనిజం ) : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలానికి తాజాగా 32 మంది లబ్దిదారులకు రూ. 12,23,000ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా గురువారం వాటిని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు అనేక రకాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు ప్రమాదాల వల్ల అనారోగ్యం వల్ల ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వారు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకొని సాయాన్ని పొందాలని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, మార సురేష్, బాలకోటి నాయక్, వస్పరి కుమార్, పాండాల శ్రీనివాస్, దాసరమోని అశోక్, రాజేష్ నాయక్, రాకేష్, మోహనకృష్ణ, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమేష్ గౌడ్ దశదినకర్మలో మధుయాష్కి గౌడ్ నివాళి -కుటుంబానికి పరామర్శ





ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (నగర నిజం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు ఉమేష్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమం సాహెబ్ నగర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరై ఉమేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకుంటూ ధైర్యం చెప్పారు. పార్టీకి, సమాజానికి ఉమేష్ గౌడ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, చంపాపేట డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, కర్మాన్ఘాట్ దేవాలయ డైరెక్టర్ కంచర్ల కవితతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) ఆరోగ్య శిబిరం

### ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ నార శ్రీలత శ్రీకాంత్











నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 9:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) ఆరోగ్య పరీక్షా శిబిరం తాండూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో యునైటెడ్ పబ్లిక్ స్కూల్ దగ్గర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్నార శ్రీలత శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరంలో వార్డు ప్రజలు పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాల కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను నిర్వహించేందుకు, వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వార్డు అభివృద్దే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారా జైపాల్ రెడ్డి, నారా అశోక్, ఎం. నర్సిములు, రాజు, ఖయ్యూం, రియాజ్, రవి, హెల్త్ క్యాంప్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో వాసవి డైమండ్ అండ్ గోల్డ్ షోరూమ్ ఘన ప్రారంభం




ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (నగర నిజం): వనస్థలిపురం పనామా గోడౌన్స్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి డైమండ్ అండ్ గోల్డ్ షోరూమ్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షోరూమ్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికులకు నాణ్యమైన ఆభరణాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, చంపాపేట డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, కర్మాన్ఘాట్ దేవాలయ డైరెక్టర్ కంచర్ల కవితతో పాటు నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి, పర్వతి గణేష్ రెడ్డి, పోచబోయిన సురేష్ యాదవ్, మణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి: కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ -- మల్కాజిగిరి, 9 ఏప్రిల్ (నగర నిజం) :చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అందులో నైపుణ్యత సాధించి ప్రతిభను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు సూచించారు.గురువారం కూకట్ పల్లి మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజనం మెనూ ప్రకారం సమయానికి పౌష్టికాహారం అందుతున్నదా అనే అంశంపై పరిశీలించారు. వసతి గృహంలో బోధన పరిస్థితులపై ప్రిన్సిపల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ చదువుతో పాటు స్పోర్ట్స్, గేమ్స్, అభిరుచుల రంగాల్లో కూడా ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఆ దిశగా అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ఉండాలని, బిడియాన్ని వదిలి తెలిసిన విషయాలను నలుగురిలో వ్యక్తపరచగలగాలని అన్నారు.మారుతున్న సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలని, స్మార్ట్ వర్క్ ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి కృత్రిమ మేధస్సు సాధనాల వినియోగం పెరుగుతోందని తెలిపారు. వీటి ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు.మంచి అలవాట్లు అలవరుచుకోవాలని, అవి భవిష్యత్తులో ఉపయోగపడతాయని అన్నారు. సబ్జెక్ట్‌పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం వస్తుందని తెలిపారు. సబ్జెక్ట్ అంటే కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి తహసీల్దార్ స్వామి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

